క్లుప్తంగా

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు గదుల ప్రారంభోత్సవంతో పాటు జూలూరులోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

నోట్‌బుక్స్ అందజేత


నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న కుంభం కీర్తి రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మై ఫ్రెండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుంభం కీర్తిరెడ్డి, మై ఫ్రెండ్ ఆర్గనైజర్ చల్లగురుకుల రఘుబాబు, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల శ్రీను, పులిగిల్ల బాలయ్య, చిన్నం శ్రీనివాస్, చుక్క స్వామి, కొండా అబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర పనులకు అధిక ప్రాధాన్యం


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో అత్యవసర పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వార్డులవారీగా చేసిన అభివృద్ధి, చేపట్టిన పలు నిర్మాణ పనులు, వాటి పురోగతిపై సమీక్షించారు. రూ. 11కోట్ల నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల కమిషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, పలు విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


పతాకావిష్కరణ చేస్తున్న భక్తులు

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన, పతాకావిష్కరణ, అభిషేకాలు, అర్చనలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్లు, పుసునాల రామచంద్రం, సత్యనారాయణ, కృష్ణమూర్తి, భక్తులు మేక వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్, సాయికృష్ణ, ప్రేమ్‌సాయి, మేక రమేష్, మాయకోటి రాజు, శ్రీను, మల్లారెడ్డి, ఆరె బాలస్వామి పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని బొడ్రాయికి పూజలు


బొడ్రాయికి పూజలు చేస్తున్న మహిళలు

సంస్థాన్ నారాయణపురం: వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని శేరిగూడెం గ్రామంలో మంగళవారం బొడ్రాయికి పూజలు నిర్వహించారు. మహిళలు జల బిందెలను తీసుకొచ్చి అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో శైలజ, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షమయ్య పాల్గొన్నారు.

పీర్లకొట్టం స్థలాన్ని కాపాడాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని భరత్‌నగర్‌లో ఆక్రమణకు గురైన పీర్లకొట్టం స్థలాన్ని కాపాడాలని కోరుతూ పలువురు నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబా, అంజయ్య, శంకరయ్య, కిష్టయ్య, సత్యం, శ్రీను, మహేష్, రామాంజనేయులు, మున్నా, చాంద్, షౌకత్, జాని, రాకేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

మొహర్రం పండుగకు ఏర్పాట్లు చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణంలో మొహర్రం పండుగకు ఏర్పాట్లు చేయాలని కోరుతూ షియా ముస్లింల ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం షియా ముస్లిం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రజా హుస్సేన్, హుస్సేన్, అద్నన్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో పచ్చదనం కరువు

- ఎండిపోయిన మొక్కలు, చెత్తా చెదారంతో నిండిన పార్కులు
- తుప్పు పట్టిన ఆట వస్తువులు
- పట్టించుకోని అధికారులు


కిసాన్‌నగర్‌లోని పార్కులో పేరుకుపోయిన చెత్తాచెదారం


ఆర్‌బీనగర్ పార్కులో కన్పించని పచ్చదనం

భువనగిరిటౌన్ : పట్టణ ప్రజలు ఆహ్లాదంగా గడపడానికి అందుబాటులో పార్కులు ఉన్నా వాటిల్లో పచ్చదనం కరువైంది. నిత్యం తీరికలేకుండా గడిపే ప్రజలు వారాంత సెలవు రోజుల్లో.. వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు సాయంత్రం పూట సేదదీరేందుకు ఏర్పాటు చేసిన పార్కుల నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పార్కుల పరిస్థితి దయనీయంగా మారింది. భువనగిరి పట్టణంలో 13 పార్కులు ఉన్నాయి. అయితే వీటి బాధ్యతను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించారు. పార్కు విస్తీర్ణం ఆధారంగా నెలకు కనీస గౌరవ భృతిగా రూ.7500వరకు చెల్లిస్తున్నారు. నిర్దేశిత వేళల్లో పార్కులను తెరిచి ఉంచడం, పార్కును శుభ్రం చేయడం, మొక్కలకు నీరు పట్టడం, ట్రిమ్మింగ్, కటింగ్ తదితర పనులను చేయాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన పరికరాలను, వసతులు మునిసిపాలిటీ సమకూర్చాల్సి ఉంటుంది. కానీ పార్కుల నిర్వహణ బాధ్యతలు తీసుకున్న వారు సరైన శ్రద్ధ చూపకపోవడం..మున్సిపల్ అధికారులు సైతం పార్కుల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పార్కులన్నీ పచ్చదనాన్ని కోల్పోతున్నాయి.

వెలవెలబోతున్న పార్కులు..

కొన్నేండ్ల నుంచి పార్కులో పచ్చదనం, కూర్చోవడానికి బల్లలు, ఇంటర్‌లాకింగ్ టైల్స్, గ్రీనరీ, చిల్డ్రన్స్ ఆడుకోవడానికి ఆట వస్తువులు లేకపోవడంతో పట్టణ ప్రజలు పార్కులకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో పార్కులు వెలవెలబోతున్నాయి. ఇదిలా ఉండగా రూ. 35 లక్షల వ్యయంతో మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని పార్కు నిర్వహణ లేక అధ్వానంగా తయారైంది. మున్సిపల్‌లో లక్షలాది రూపాయల హరిత నిధి ఉన్నప్పటికీ పార్కులను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పార్కులను అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

పార్కులను అభివృద్ధి చేస్తాం

పట్టణంలోని పార్కులను అభివృద్ధి చేస్తాం. పార్కులను సందర్శిస్తాం. పార్కులు నిర్వహణ మెరుగు పర్చే విధంగా చూస్తాం. పార్కుల నిర్వహణ సరిగ్గా చేయని వారిపై చర్యలు తీసుకుంటాం.

–రామాంజులరెడ్డి, మున్సిపల్ కమిషనర్

బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర


మాట్లాడుతున్న జహంగీర్

చౌటుప్పల్ : సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర జరుగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనులకు వేలంపాట నిర్వహించడాన్ని నిరసిస్తూ ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సింగరేణి నుంచి బొగ్గును ఉత్పత్తి చేయాలే తప్పిస్తే వేలం వేయొద్దన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ వేదికగా వేలం నిర్వహించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య, బూరుగు కృష్ణారెడ్డి, సైదులు, సంజీవరెడ్డి, కిష్టయ్య, మోహన్, బాలయ్య పాల్గొన్నారు.

పదోన్నతులు పొందిన పలువురికి సన్మానం


సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : ఉద్యోగాల్లో పదోన్నతులు పొందిన చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల 1984–85బ్యాచ్ పూర్వ విద్యార్థులను మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో ఆ బ్యాచ్ స్నేహితులు సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ప్రదానోపాధ్యాయురాలుగా పదోన్నతి పొందిన ఎస్‌కె. షమీంబేగం, ఏఎస్ఐగా పదోన్నతి పొందిన పల్చం కృష్ణయ్యతో పాటు సింగిల్‌విండో చైర్మన్‌గా ఎన్నికైన చెన్నగోని అంజయ్యగౌడ్ ఉన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పులిజాల గిరిధర్‌రావు, మారుపాక ఆంజనేయులుగౌడ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముటుకుల్లోజు ప్రభాకర్‌చారి, చింతల వెంకట్‌రెడ్డి, ఎంఎస్‌గౌడ్, బోనగిరి శ్రీనివాస్, సుర్కంటి రాజిరెడ్డి, గోశిక భాస్కర్, సత్యనారాయణ, సుర్కంటి నర్సిరెడ్డి, జంగారెడ్డి, విశ్వనాథచారి, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


భువనగిరి రూరల్ : రేవంత్ రెడ్డి చిత్రపటానికికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


బీబీనగర్ : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణాలు మాఫీ చేయడానికి కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని అనాజీపురం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెలిశాల మురళి ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మైలారం వెంకటేశ్, కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, వెలిశాల కష్ణ, బిట్టు సుధాకర్, ఎండీ.శాబుద్దీన్, గోగు శ్రీహరి, ముద్దబోయిన వెంకటేశ్, శ్రీరాం బాలకష్ణ, గోగు మల్లయ్య, తెల్జీరు వెంకటేశ్, ఎండి.షానూర్, రహీం, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో..

అనంతారం గ్రామంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పక్కీరు కొండల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ విఠల్ వెంకటేశ్, ఎర్ర శ్రీరాములు, ఎర్ర మహేష్, సల్ల పాండు, అంజమ్మ, ఇందిరమ్మ, ఐలయ్య, సత్యనారాయణరెడ్డి, రాజిరెడ్డి, సత్తయ్య, రాజయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణాలు మాఫీ చేయడానికి కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చెరుకు అచ్చయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గండు బస్వయ్య, చెర్కు బాల్‌రాజు, లక్ష్మీనారాయణ, అశోక్, మల్లేశం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయం


మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్) : రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామన్నారు. గతంలో ఎల్‌టీ లోన్ రూ. 65 లక్షలు మాత్రమే ఉండేదని, ఇప్పుడు రూ.7 కోట్ల వరకు ఇస్తున్నామన్నారు. క్రాప్ లోన్లు రూ.10 కోట్లు వరకు ఇచ్చామని తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాల జాబితాను మాఫీ చేయడానికి బ్యాంక్‌కు పంపించామన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతుల వద్ద వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్‌లు కుళ్ల సిద్దులు,, ఆరె మల్లేషం, గవ్వల నర్సింహులు, బీస క్రిష్ణం రాజు, దడిగె అంజయ్య, బైరపాక లక్ష్మీ, సీఈవో వెంకట్ రెడ్డి, ఎగ్గిడి బాలరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ఎన్నిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం కామధేనువు పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా ముసుగు వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లుగా కొణతం లింగారెడ్డి, గజ్జి మల్లేష్, బద్దం రాజిరెడ్డి, కొణతం మహేందర్‌రెడ్డి, నల్ల హోలియమ్మ, కన్నెవేణి పరమేష్, గడ్డం చంద్రయ్య, సురేందర్, నరేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తొగిటి మనోహరాచారి, బొంత నాగార్జున్ రెడ్డి, రైతులు భీమ్‌రెడ్డి, నర్సిరెడ్డి, లక్ష్మయ్య, యాకయ్య, స్వామి, లింగయ్య పాల్గొన్నారు. పాలడుగు గ్రామ శివ శంకర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. నూతన చైర్మన్‌గా ఎడ్ల భగవంత్, డైరెక్టర్లుగా ముక్కాముల శ్రీశైలం, చల్లగొల్ల మచ్చగిరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, మాజీ చైర్మన్ ముప్పిడి నర్సయ్య, శ్రీను, బరిగెల రాజు, రేణుక, బర్ల రవీందర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

తుక్కాపురం పాల సంఘం ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం పాల సంఘానికి మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా నోముల వెంకటయ్య, డైరెక్టర్లుగా ఎర్కల వెంకటేష్, శ్రీను, బడిగ సత్తయ్య, పొనగాని వెంకటేశ్వర్లు, ఎస్. అశోక్, బి. శ్రీశైలం, ఎస్. రమేష్,నోముల సిద్దయ్య, ఎం. యాదగిరిలను ఎన్నుకున్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు మండలం మందనపల్లి గ్రామ పాల సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. చైర్మన్‌గా నోముల వెంకటేష్, డైరెక్టర్‌లుగా సోకం వెంకటేష్, ఐల స్వాతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్ కడకంచి క్రిష్ణ, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈత మొక్కల పెంపకంతో జీవనోపాధి మెరుగు


ఈత మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సీఐ దీపిక

రాజాపేట : ఈత మొక్కల పెంపకంతో గీతా కార్మికులకు జీవనోపాధి మెరుగు పడుతుందని ఎక్సైజ్ సీఐ దీపిక గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పుట్టగూడెం గ్రామంలో రైతు సిందిల రమేష్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల్లోని ఈత వనాలను సంరక్షించుకోవాలన్నారు. మొక్కలు కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, నాయకులు పంజాల ప్రవీణ్ గౌడ్, సిందిల భాస్కర్ గౌడ్, రాజీవ్, బాలయ్య గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007–08 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్టికోల జ్యోతి, కమ్మంపాటి సుచరిత, సోలిపురం ఏలేంద్ర, కొండపల్లి రాజు, కవిడె మహేందర్, రేణుక, సోలిపురం జ్యోతి, కె. మహదేవరెడ్డి, డి. వెంకన్న, నాగరాజు, నర్సయ్య పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలించిన కుంట మట్టి సీజ్


అక్రమంగా తరలించిన కుంట మట్టిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

వలిగొండ: మండలంలోని రెడ్లరేపాకలో ఉన్న క్యాసనోనిబావి కుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు మంగళవారం కుంటను పరిశీలించారు. గ్రామానికి చెందిన పంతంగి రాజు గత మూడు రోజులుగా రాత్రి వేళల్లో కుంట నుంచి ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలించి తన సొంత భూమిలో డంప్ చేయడంతో ఆ మట్టిని సీజ్ చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు మట్టి తరలించిన వ్యక్తిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నీటి పారుదలశాఖ ఏఈ శిల్ప చెప్పారు. చెరువులు, కుంటల మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవన్నారు. వారి వెంట రెవెన్యూ అధికారులు మనోహర్, కరుణాకర్ రెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మిక్చర్ తయారీ పరిశ్రమ యజమానిపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడిబజార్‌లోని నివాస గృహాల మధ్య మిక్చర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసిన యజమాని గుంటి మచ్చగిరిపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆ కాలనీ వాసులు మంగళవారం మున్సిపల్ కమిషన ర్ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వా రిలో ఎడ్ల యాకయ్య, శ్రీవాణి, పావని, సునీత, స్వామి, పక్కీర్, శోభారాణి తదితరులున్నారు.

కుళ్లిన గుడ్లు అమ్ముతున్న వారిపై చర్య తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గల ఓ స్టోర్‌లో కుళ్లిన గుడ్లు అమ్ముతున్నారని వారిపై చర్య తీసుకోవాలని పట్టణ కేంద్రానికి చెందిన కీర్తి సంజీవ డిమాండ్ చేశారు. కుళ్లిన గుడ్లు అమ్మిన స్టోర్ వద్ద మంగళవారం ఆయన ఆందోళన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 23వ తేదీన స్టోర్ నుంచి గుడ్లు తీసుకెళ్లాలనని వాటిని మరుసటి రోజు ఉడకపెడితే కుళ్లిపోయయన్నారు. కుళ్లిన గుడ్లను విక్రయిస్తున్న దుకాణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హెడ్ కానిస్టేబుల్ యాదగిరికి సన్మానం

యాదగిరిగుట్ట: ఐక్యరాజ్య సమితి ద్వారా వివిధ దేశాల నిర్వహించే శాంతి కమిటీ విధుల నిర్వహణకు ఎంపికైన ఆలేరు పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ చొగాని యాదగిరిని మంగళవారం యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ సన్మానించి అభినందించారు శాంతి కమిటి విధులకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమన్నారు. ఆయన సన్మానించిన వారిలో సీఐలు రమేష్, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో చైర్మన్‌కు..

మోత్కూరు : మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లను మంగళవారం మన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ కృష్ణారావు, అజయ్‌కుమార్, రమేష్, జోసఫ్, రాజు, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వలిగొండ : మండలంలోని లింగరాజుపల్లి మూసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బోరు మోటారు ప్రారంభం

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 26వ వార్డులోని చిల్డ్రన్ పార్కు లో మంగళవారం బోరు మోటారును మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాజులరెడ్డి, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహా, ప్రమోద్ కుమార్, యూత్ దర్శన్,బట్టు సందీప్ సాయి, సోమన్న, లక్ష్మారెడ్డి, అసద్, ప్రభాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

మోత్కూరు : ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మందుల సామేల్‌కు మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తే తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అవిశెట్టి అవిలమల్లు, పైళ్ల సోమిరెడ్డి ,మలిపెద్ది మల్లారెడ్డి, తండ్ర సత్తయ్య, గుండా రాములు, అవిశెట్టి కిరణ్, పాండు, మెంట నగేష్, బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలి

చౌటుప్పల్ : ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు ఖచ్చితంగా 25శాతం సీట్లు కేటాయించాలని కోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పలు పాఠశాలల యాజమన్యాలకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో దిండు భాస్కర్, పబ్బు వంశీ, వినయ్‌రెడ్డి, నరేష్, శరత్, శ్రావణ్, సాయి, సంతోష్, మంజునాథ్‌రెడ్డి, పవన్, శివసాయి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల మోడల్ స్కూల్ మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా పాఠశాలకు పూర్తిస్థాయి వార్డెన్ ను నియమించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అన్నారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి కుమార్ తో కలిసి మోడల్ స్కూల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల సాయికుమార్, బూడిద సాయి చరణ్, ఎస్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో పనిచేయాలి


చౌటుప్పల్ : మొక్కలు నాటి నీరు పోస్తున్న బీజేపీ నాయకులు


రామన్నపేట : మొక్క నాటుతున్న బీజేపీ నాయకులు


వలిగొండలో..

చౌటుప్పల్ : శ్యామాప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో బీజేపీ శ్రేణులు పనిచేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చిరంజీవి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్కులో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, దాసోజ భిక్షమాచారి, బత్తుల జంగయ్య, వనం ధనుంజయ్య , లగ్గోని పాండు, కడవేరు పాండు, బత్తుల జనార్ధన్, భాస్కర్, వంశీ, నరేష్, వినయ్‌రెడ్డి, నరహరి పాల్గొన్నారు.

రామన్నపేట : డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురష్కరించుకుని బీజేపీ నాయకులు మంగళవారం మండలకేంద్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య మాట్లాడుతూ దేశానికి శ్యాంప్రసాద్ ముఖర్జీ అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ ఏనూతల సురేష్, కోకన్వీనర్ దూలం విజయ్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, రావుల నరేష్, రచ్చ వినయ్, మిర్యాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని టేకులసోమారం గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, లోడి లింగ స్వామీ, మందాడి రంజిత్ రెడ్డి, మందుల నాగరాజు, బార్ల మల్లేశం, పాటి వెంకట్ రెడ్డి, పాటి అంజి రెడ్డి, లక్ష్మారెడ్డి, శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అనంతరెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాజాపేట : మండలంలోని పాముకుంట పరిధిలో గల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఒడి బియ్యం పోశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు తరునహరి నరేష్, పడాల శివగౌడ్ అపర్ణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

మునుగోడు: ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ఎం.నరేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం మునుగోడు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఇసుక ట్రాక్టర్ల యజమానులతో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పూజ పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

చండూరు (గట్టుప్పల్): ఈ నెల 26, 27 తేదీల్లో నల్లగొండలో జరిగే కేవీపీఎస్ జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్టు శివకుమార్ పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వెల్మకన్నె ఎంపీటీసీ చాపల మారయ్య, దోటి శేఖర్, మల్లేష్, యాదయ్య, నరసింహ, శ్రీను, యాదయ్య, మహేందర్, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తంపై వీడియో కాన్ఫరెన్స్

గుండాల : వానాకాలం పంటల సాగుపై మండల కేంద్రంలోని రైతు వేదిక క్లస్టర్ లెవల్‌లో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వివిధ పంటల సాగు విధానం, చీడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ బి.వెంకటేశ్వరరావు, ఏఓలు ఎస్.లావణ్య, వై.దీప్తి, బి.అరుణకుమారి, స్వప్న, ఏఈఓలు క్రాంతి, రాంసింగ్ పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు